

డిప్యూటీ సీఎంను కలిసిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - నక్కపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జనసేన అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అమరావతి నది వాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ పంచాయతీ రాజ్ వ్యవస్థను గత ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్వీర్యం చేసి ందని గ్రామాల అభి వృద్ధికి దృఢ సంక ల్పంతో పని చేస్తూ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారని, రాష్ట్రంలో మహిళలకు రక్షణగా పోలీసు వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ కార్మికులను ఆప్కాస్లో కలపాలి

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్

విశాలాంధ్ర - అనకాపల్లి : జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న పారిశుధ్య, భద్రత, పెస్ట్ కంట్రోల్ కార్మికులు ను గుత్తేదారు వ్యవస్థను రద్దు చేసి, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం ఎస్. సంతోష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల మాదిరిగా ఆసుపత్రి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ వైద్యఆరోగ్య శాఖకాంట్రాక్ట్ కార్మికుల సొమ్ము కాజేసిన కాంట్రాక్టర్లు పై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి కార్మికుల సొమ్ము వారికే తిరిగి ఇవ్వాలని. కార్మికులసమస్యలు పరిష్కారం చేయాలని అడిగితే పరిష్కారం చేయలేక సరికదా అధికారులు ఎందుకు కార్మికులు చిన్న చూపు చూస్తున్నారు అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు పి ఎఫ్, ఈ ఎస్ ఐ స్లీ దీప్ ఇవ్వాలని, .జిల్లాలో వివిధ ఆసుపత్రి పడకల తగ్గ సిబ్బందిలేక పోవడం తో అదనపు పని భారం పడి కార్మికులుతీవ్ర ఒత్తిడి కి గురువుతున్నారనీ తక్షణమే సిబ్బంది నియమించాలన్నారు. కార్మికులు సమస్యల పరిష్కారం చేయకుంటే ఛలో విజయవాడ, కార్మికులు జరుగుతున్న అన్యాయం పై హై కోర్టు కు తీసుకు వెళ్లే కార్యక్రమాలు నిర్వహించి స్వామని తెలిపారు.కార్యక్రమం లో సత్యవతి,కిరణ్, వర ప్రసాద్, చిన్న అప్పారావు, వి.అప్పలరాజు,.నాగ రత్నం నాగమణి, కుమారి, రాజ్య లక్ష్మి,అదిరి రాజు, ప్రసాద్, పార్వతి,ఈశ్వర్ అరుణ తో పాటు జిల్లాలో వివిధ ఆసుపత్రి కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

రాష్ట్రానికి 7 ఈఎస్ఐ ఆసుపత్రులు : మంత్రి వాసంశెట్టి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : జిల్లాలోని ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో నిర్మించనున్న ఇఎస్ఐ ఆసుపత్రికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టరు విజయక్రిష్ణన్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి 7 ఇ ఎస్ ఐ ఆసుపత్రులు మంజూర్యయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. 69 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణపనులను మూడు సంవత్సరాలలో పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి 2022లోనే మంజూరైనప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం జరుగలేదని, కొద్ది రోజుల క్రితం లక్ష్యాఫార్మాలో సంభవించిన ప్రమాదంలో 15మంది కార్మికులు చనిపోయారని ఆసుపత్రి నిర్మాణం పూర్తయి ఉంటే తక్షణ వైద్యం అందించి అందులో కొద్దిమందినైనా కాపాడుకొనేవారమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో ప్రస్తుతం నిర్మాణపనులను మొదలు పెట్టినట్లు తెలిపారు. జిల్లాకలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ అచ్యుతాపురంలో రెండు ఎకరాల భూమిలో 30 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణపనులను ప్రధానమంత్రి శంఖుస్థాపన చేసారని తెలిపారు. అచ్యుతాపురంలోని స్పెషల్ ఎకనామిక్ జోన్ ప్రాంతంలో ఈ ఆసుపత్రి 25 కిలోమీటర్ల పరిధిలోని 600 కర్మాగారాలు/సంస్థలలో పనిచేస్తున్న దాదాపు 37,000 మంది బీమా పొందిన కార్మికులకు మరియు 1,40,000 మంది లబ్ధిదారుల మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు అందిస్తుందని జిల్లా కలెక్టరు తెలిపారు. శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికుల సంక్షేమానికి, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఇ జెడ్ లో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరుచేసినట్లు తెలిపారు. ఆసుపత్రి నిర్మాణానికి స్థలం కేటాయింపులు చేసి నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఆసుపత్రిలో హోస్పిటల్, మెడిసిన్, సర్జరీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, ఎనస్థీషియ స్పెషాలిటీలలో సెకండరీ కేర్ సేవలను అందిస్తుందని సూపర్ స్పెషాలిటీ మందులతో సహా అన్ని మందులను కూడా అందిస్తున్నారు. కార్మిక శాఖ పరిమితి అంతకంటే ఎక్కువ కార్మికులు గల సంస్థను గుర్తించి ఈ పథకం ద్వారా కార్మికులకు, వారి కుటుంబాలకు సేవలు అందిస్తుందని తెలిపారు. అచ్యుతాపురం, పరవాడ, అనకాపల్లి మరియు అల్లూరి సీతా రామరాజు మరియు సమీప ప్రాంతాలలో వారు ఉపాధికి ప్రవేశించిన మొదటి రోజు నుండి, అలాగే పదవీ విరమణ పొందిన మరియు శాశ్వతంగా వికలాంగులైన కొద్ది రోజుల క్రితం బీమా వ్యక్తులు మరియు వారి జీవిత భాగస్వాములు వార్షిక ప్రీమియంగా కేవలం 120 రూపాయలు చెల్లించి ఈ సేవలు పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, ఇఎస్ఐసి రీజనల్ డైరెక్టర్ ఎ. వేణుగోపాల్, ఇఎస్ఐసి నార్త్ జోన్ మెడికల్ కమిషనర్ డా.వసోర ఇ. నాన్ గ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చెయ్యాలి

విశాలాంధ్ర - అనకాపల్లి : పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దొడ్డి రమణ భవనంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా దీవెన విద్యా వసతి ఫీజు రీయింబర్స్మెంట్, తల్లికి వందనం వెంటనే అమలు చేయాలని గోడపత్రికలో విడుదల చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి ఎం. రమణ మాట్లాడుతూ జిల్లాలో వేల సంఖ్యలో విద్యార్థులు ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక ఫీజులభారం విద్యార్థులు తల్లిదండ్రుల మీద పడుతుంది. ఒకవైపున సెమిస్టర్ పరీక్షలు వస్తున్న సందర్భంలో కాలేజీ ఫీజు కట్టకపోతే సెమిస్టర్ ఫీజ్ కట్టించుకోమని కాలేజీ యాజమాన్యాలు చెప్పడం విద్యార్థిని వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన గురిచేస్తుంది. విద్యార్థులు తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే.అర్జున్. తరుణ్ పాల్గొన్నారు.

కుమారపురంలో విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలం లోని కుమారపురం గ్రామంలో వట్టవగలే విద్యుత్ దీపాలు వెలుగుతున్న పట్టించుకోరా? అనే వార్త విశాలాంధ్రలో ప్రచురి తమైంది. దీనిపై స్పంది చిన అధికారులు గ్రామంలో అన్ని విద్యుత్ స్తంభాలు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, పంచాయతీ లైన్మెన్ తో కలిసి ఎంపిటి పాడైన విద్యుత్ స్తంభాలకు మరమ్మత్తులు చేయించి పగటిపూట వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకున్నారు.

'పొలం పిలుస్తోంది'తో రైతులకు మేలు

ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

విశాలాంధ్ర - కశింకోట : పొలం పిలుస్తుంది కార్యక్రమంతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని అడ్డాం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి స్వప్న ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ.రైతులకు లాభం వచ్చే విధంగా ప్రభుత్వం వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేస్తుందన్నారు.వ్యవసాయ అధికారులు సలహాలు సూచనలు రైతులు తప్పనిసరి పాటించాలని సూచించారు. తుఫాన్ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని రైతులకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి స్వప్న, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న విద్యా దీవెన, విద్య వసతి విడుదల చేయాలి

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద పెండింగ్లో ఉన్న విద్యా దీవెన విద్య వసతి విడుదల చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్ర ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. రమణ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి డిగ్రీ ,పీజీ బీటెక్, డిప్లమో, ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రావడం లేదని విద్యా దీవెన ఇవ్వలేదని ఐదు రాకపోవడం వలన విద్యార్థులు ఫీజులు కట్టలేక తల్లిదండ్రుల పైన తీవ్రమైన భారం పడుతుందని కొంతమంది తల్లిదండ్రులు ఫీజులు కట్టడానికి అప్పుల బారిన మరియు సొంత భూములు నగదు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వ పెట్టి సుమారుగా 100 రోజులు దాటిన విద్యార్థుల పట్ల ఏ టువంటి నిర్ణయం తీసుకోలేదని ఒకవైపు సెమిస్టర్ పరీక్షలు వస్తున్నాయి సెమిస్టర్ ఫీజులు కాలేజీకి ఫీజు చెల్లించాలని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విద్య దీవెన విద్యా వసతులు బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని ఎడల విద్యార్థులు నైతికంచేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అర్జున్ తరుణ్ విద్యార్థులు తదితరులు,పాల్గొన్నారు.

యంగ్ ఇండియన్ జాతీయ స్థాయి సేవా పురస్కారం అందుకున్న గణేష్ కొమ్మోజు

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో టి. సిరసపల్లి గ్రామానికి చెందిన నిరంతర్ సేవ ఫౌండేషన్ గణేష్ కొమ్మోజు కు యంగ్ ఇండియన్ జాతీయస్థాయి పురస్కారాన్ని హైదరాబాద్లో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ అధికారులు సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ శ్రీనివాసరావు, జేబీ బాలు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాకు చెందిన గణేష్ కొమ్మోజు నిరంతర్ సేవ ఫౌండేషన్ స్థాపించి వాలంటీర్లు, రక్తదాతలు సహకారంతో రక్తదాన కార్యక్రమాల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల లో విశిష్ట అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గణేష్ చిన్న వయస్సులోనే రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో సకాలంలో రక్తాన్ని ఏర్పటుచేయడం, కరోనా సమయం నుండి ఆహార పంపిణీ, ఉచిత మందుల పంపిణీ, ఉచిత ఆక్సిజన్ సిలిండర్స్ సర్వీస్, ఉచిత మెగా వైద్య శిబిరాలు, వైద్య చికిత్సలు , యచకులకు, వృద్ధాశ్రమాలకు, అనాథాశ్రమాలకు అన్నదానం%కు వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రతిష్ఠాత్మకమైన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ క్లబ్ అవార్డు కు ఎంపీ చేయడం పట్ల హర్షం చేశారు.

పల్లెలే దేశానికి పట్టు గొమ్మలు : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

విశాలాంధ్ర - కశింకోట : పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని.. పల్లెలు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని నైతుని,ఎన్. జీ.పాలెం, జడ్.తుని, అడ్డాం గ్రామాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. రూ. 2 కోట్ల 72 లక్షల 50 వేల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేపట్టారు.నై.తుని గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 85లక్షలు,ఎన్.జీ.పాలెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 20 లక్షల, జె.జె.ఎం పథకంలో ఇంటింటికీ ట్రాగునీటి పైప్ లైన్ల నిర్మాణానికి రూ. 46లక్షల 80వేలు, జ.తుని గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 15 లక్షల 40 వేలు, జె.జె.ఎం పథకంలో ఇంటింటికీ ట్రాగునీటి పైప్ లైన్ల నిర్మాణానికి రూ. 59 లక్షలు,అడ్డాం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 16 లక్షల80వేలు, జె.జె.ఎం పథకంలో ఇంటింటికీ ట్రాగునీటి పైప్ లైన్ల నిర్మాణానికి రూ. 29 లక్షల50వేలు రూపాయలతో పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు.గ్రామాలలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు కొంతమంది వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ సోదరుడు చిన్ని కృష్ణ,అతిథులను నై.తుని గొంతిన చిరంజీవి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు,బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మలసాల అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ తేజ గోపికృష్ణ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, కలిగట్ల సింహాద్రి కర్రి వెంకట సత్యనారాయణ,గొంతిన చిరంజీవి,యలమంచిలి వెంకట్రావు,మజ్జి ప్రకాష్,మజ్జి కుమార్, ఉల్లింగల రమేష్, నయనం శెట్టి రమణ రావు,పంచాయతీ రాజ్ డీ.ఈ వేణుగోపాల్, ఎంపీడీఓ రవి కుమార్ తహసిల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్, జె.జె.పథకంఅధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన రాజయ్యపేట టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నక్కపల్లి : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, గనుల శాఖ అనకాపల్లి జిల్లా ఇంచార్జ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర విశాఖపట్నం ఎయిర్ పోర్టు లో రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ ఇచ్చి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మత్స్యకారుల సమస్యలను ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - పరవాడ : మండలంలోని ముత్యాలమ్మ పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సింహాద్రి ఎన్టీపీసీ ఉద్యోగి (ఆర్ఎల్ఐ విభాగం సబ్ ఆఫీసర్) రుగడ లక్ష్మి పరీక్ష సామాగ్రిని వితరణ చేశారు. తన సొంత నిధులు వెచ్చించి 23 మంది విద్యార్థులకు ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులు, నోట్ బుక్స్ తదితర సామాగ్రిని మంగళవారం అందజేశారు. అలాగే తన సొంత నిధులతో ఎన్టీపీసీ మెయింటెనెన్స్ వర్కర్లు 100 మందికి డ్రెస్ మెటీరియల్ ను అందజేశారు. పరీక్ష సామాగ్రిని అందుకున్న విద్యార్థులతో పాటు డ్రెస్ మెటీరియల్ అందుకున్న ఎన్టీపీసీ మెయింటెనెన్స్ వర్కర్లు ఈ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలోని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రిలో మంగళవారం ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీఎన్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగా ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని నిర్వ హించారు. ధన్వంతరీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద వైద్యం పిల్లల నుంచి పెద్దల వరకూ ఎంతో మంచిదన్నారు. ప్రభుత్వం ఆయుర్వేద ఆస్పత్రుల్లో దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఉచితంగా మందులను అందుబాటు లో వుంచిందని, ఈ సేవలను సద్వినియోగపర్చు కోవాలని సూచించారు. అనంతరం ప్రసాదాన్ని పం పిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది నరసమ్మ, యోగా టీచర్లు దవరసింగి రాంబాబు, డీ ఎన్ వీ సాయి పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వి.కె. నరసింహారావు, రామసీత దంపతులు వేద పండితుల శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల నడుమ ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహించారు. సర్వజనుల ఆరోగ్యం సుభిక్షంగా ఉండాలని గత కొన్ని సంవత్సరాలుగా ధన్వంతరి జయంతి రోజున ఈ హోమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన, సలాక్యతంత్రం (కంటి, ముక్కు, చెవి, మెడ, తల సంబంధిత చికిత్స) లో ప్రావీణ్యం గల ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు, కేరళ రాష్ట్రం త్రిసూర్ లో సునేత్రి ఆయుర్వేద హాస్పిటల్ అండ్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వైద్య ఎమ్.ప్రసాద్, కానేనాడ్ జటాస్ ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సిస్టమ్స్ మేనేజింగ్ పార్ట్నర్ డాక్టర్ జటావల్లభుల ఎల్.యన్.శాస్త్రి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైద్య ఎమ్.ప్రసాద్ మాట్లాడుతూ ఆయుర్వేదం మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప సంపద అని, ఆయుర్వేదం మనిషి ఆరోగ్యకరమైన జీవన విధానానికి దారిని చూపే ఒక దిక్సూచి అని, ప్రపంచ దేశాలు కూడా నేడు ఆయుర్వేద వైద్య ఆవశ్యకతను గుర్తించి వైద్య విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని, కేరళలో ఆయుర్వేద వైద్యానికి వచ్చేవారిలో 80 శాతం మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుండి వివిధ రకాల సమస్యలతో వస్తున్నారని తెలిపారు. ఆయుర్వేదం కేవలం వయసు మళ్ళిన వారికి మాత్రమే అనే అపోహ నేటి యువతలో ఉందని, ఆయుర్వేదం అన్ని వయసుల వారి రుగ్మతలను సమూలంగా నివారించేస్తుందని, పూర్వ ఋషుల ద్వారా పొందుపరచబడిన ఆరోగ్యసూత్రాలు మూలికలతో మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందామని తెలిపారు. డాక్టర్ జటావల్లభుల ఎల్.యన్.శాస్త్రి మాట్లాడుతూ ఆయుర్వేదంతోనే మాత్రమే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని, మనం ఎదుర్కొంటున్న అనేక అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదం మాత్రమే సరైన సమాధానమిస్తుందని తెలిపారు. చిన్న చిన్న రుగ్మతలకు వైద్యశాలలకు వెళ్లే అలవాటు మానుకోవాలని, మెంతులు, జీలకర్ర వంటి వాటిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని వాటిని వినియోగించడం ద్వారా మన శరీరాన్ని మందులతో నింపుకున్నామని తెలిపారు. కోవిడ్ తరువాత భారత వైద్య విధానం పట్ల ప్రపంచ దేశాలకు ఆసక్తి కలిగిందని, ప్రాచీన శాస్త్రాలలో ఉన్న విషయాలను మన సంపద అని తెలిపారు. ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వి.కె. నరసింహారావు మాట్లాడుతూ ధన్వంతరి జయంతి రోజున ఆయుర్వేదంలో విశిష్ట సేవలందించిన వారిని సన్మానించడం ఎంతో ఆనందదాయకమని, కేరళ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన ఆయుర్వేద వైద్యాన్ని ఇక్కడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయుర్వేద చికిత్సాలయం స్థాపించి ఆయుర్వేద సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, సమీరా, శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ అడ్వైజర్ డాక్టర్ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఆయుర్వేద చికిత్సాలయం ప్రధాన వైద్యులు డా. రమేష్ బాబు, ఆయుర్వేద చికిత్సాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాయగూరల నిల్వకు కోల్డ్ స్టోరేజ్ కావాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : ఈ ప్రాంతంలో ఎక్కువగా కాయగూరలు పండిస్తున్నందున దృష్ట్యా వాటిని నిలువ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని కాయగూరల రైతులు అధికారులను అభ్యర్థించారు. మంగళవారం అర్జి కెసంతపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వ్యవసాయ అధికారి సోమశేఖర్ వివరించారు. కాయకూరలు మామిడి పంట ఎక్కువగా పండిస్తున్నామని , వాటికి సరియైన ధరలేని సమయంలో మార్కెట్ కు అనుగుణంగా అమ్ముకునేందుకు ఒక కోల్డ్ స్టోరేజ్ ను వ్యవసాయ యంత్రీకరణ పనిముట్లు ను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు . కె సంతపాలెం క్షేత్ర సందర్శన లో కాలి ఫ్లవర్ ఉల్లి పంటలను సందర్శించి తెగుళ్ల పురుగు లకు కొట్టవలసిన మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో బోలెం సత్యనారాయణ మూర్తి బందారు దొరబాబు బందారు రమణ పాత్రుడు బోలెం సత్యనారాయణ బోలెం సూర్యనారాయణ వి హెచ్ ఏ కుమార్ సౌజన్య రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దీపం పథకం

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : ప్రభుత్వం అందిస్తున్న దీపం పథకం ప్రతి లబ్ధిదారుకు అందించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో సివిల్ సప్లయి అధికారులు, గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ "ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ఇచ్చిన హోమ్ మేటర్ మరియు కమిషనర్, పౌర సరఫరాల విభాగము వారు ఆదేశముల ప్రకారము అర్హులైన లబ్దిదారులకు "దీపం పథకము-2" పథకం ద్వారా ప్రతి సంవత్సరమునకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్థికసంవత్సరానికి సంబంధించి మార్చ్ 31 వరకు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా చేయబడుతుందని, ఈ పథకము ఈ నెల 31 వ తేదీ నుంచి ప్రారంభించబడుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇందుకు ఆధార్ కార్డు నెంబరు, రేషన్ / బియ్యం కార్డు నెంబరు, ఆధార్ నెంబరు తో లింకు చేయబడిన బ్యాంకు ఖాతా (ఎకౌంటు) నెంబరు, గ్యాస్ కనెక్షన్ నెంబరు ఉన్న గ్యాస్ వినియోగదారులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. అర్హత గల లబ్ధిదారులకు ఈ నెల 31వ తేదీ నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా ప్రారంభించబడునని, గ్యాస్ బుక్ చేసుకున్న అర్హత గల లబ్ధిదారులకు ఈ నెల 31 వ తారీఖు నుంచి వచ్చే సంవత్సరము మార్చ్ నెల 31 వ తేదీ వరకు ఐదు నెలలవరకు దీపం-2 పథకము మొదటివిడతగా సరఫరా జరుపబడునని తెలియజేసారు. జిల్లాలో గల అన్ని గ్యాస్ కంపెనీలు పోర్టల్ యందు లబ్దిదారుల జాబితా అందుబాటులో ఉందని, ఈ నెల 29వ తేది నుండి లబ్దిదారులు తమ గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కొరకు బుకింగ్ చేసుకోవచ్చునని, గ్యాస్ ఏజెన్సీ వారికి మొదట చెల్లించిన యెడల లబ్దిదారుల అర్హులు అయినచో తమ మొబైల్ నెంబరుకు ఒక మెసేజ్ వచ్చునని, అలా మెసేజ్ వచ్చిన లబ్దిదారులకు చెల్లించిన మొత్తము సొమ్ము వారికి గ్యాస్ డెలివరీ అయిన 48 గంటలలోగా వారి ఆధార్ సంఖ్య సంబంధిత బ్యాంకు ఖాతా నందు జమ చేయబడునని తెలిపారు. ఆయిల్ కంపెనీలు మరియు గ్యాస్ పంపిణీ దారులు తగిన గ్యాస్ సిలిండర్ల నిల్వలు బుకింగులకు అనుగుణముగా పంపిణీకి సిద్ధముగా ఉంచుకోవాలని జిల్లాలో గల మూడు కంపెనీలు ఇండియన్ గ్యాస్, భారత్ పెట్రోలియం మరియు హిందుస్తాన్ గ్యాస్ వారి పరిధిలో గల తమ తమ గ్యాస్ పంపిణీదారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సంయుక్త కలెక్టర్ తెలిపారు. లబ్ది దారులు సిలిండర్లు అక్రమముగా అమ్ముకుంటే చేయకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్ ప్రక్క జాతీయ రహదారి లో గల కాఫీ హోటల్స్, టీ స్టాల్స్ మరియు ఇతర ప్రాంతములలో ఈ పథకమునకు సంబంధించిన గ్యాస్ బండలు (గ్యాస్ సిలిండర్లు) అక్రమముగా వినియోగము జరిగిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాదంగి : మండలంవీర సాగరం మరియు తెంటు వలస గ్రామంలో సాగు చేస్తున్న వరి పంటలో మానిపండు తెగులు గుర్తించడం జరి గిందని దీని నివారణకు రైతులంతా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి కే.శిరీష కోరారు. ఆయా గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం వరి పంటలో ఆశించే చీడ పిడల యాజమాన్యం తెలియజేశారు. పొలం లో మానిపండు తెగులు గమనించడం జరిగింది, దీని నివారణ కొరకు ప్రోపికోన జోల్. ఒక మిల్లీ గ్రా ము కు. లీటర్ నీటిలి కలిపి స్ప్రే చేయాలని సూచించారు మరియు జీవన ఎరువులు ఆయన ఫాస్ఫరస్ బ్యాక్టీరియా మరియు పొటాషియం బ్యాక్టీరియా గురించి వివరించారు, అపరాలు లో యాజమాన్యం పద్ధతులు కూడా తెలిపారు.

ఇక్కడ ఇళ్ళులు కట్టే పరిస్థితి లేనట్లేనా..!

ఎంకెవలస కాలనీలో పునాదులు పడని వైనం

బాధ్యతలు తీసుకున్న కాంట్రాక్టర్ మధ్యలో వదిలేసిన పరిస్థితి

విశాలాంధ్ర - జామి : ఊరికి దూరంగా ఉన్నా ఏదో గూడు అనేది ఇస్తారంటే మొకాసా కొత్తవలసలోని నిరుపేదలు సరే అన్నారు. తీరా ఇల్లులు కట్టే ఆర్థిక స్థోమత తమకు లేదని చెప్పిన అధికారులు, స్థానిక నేతలు కలిసి మీకు మేమున్నాం అని ఓకాంట్రాక్టర్‌ను తెరపైకి తెచ్చారు. తీరా ప్రభుత్వం ఇచ్చే బిల్లులు, తమవద్ద కొంత నగదు తీసుకున్నారు తప్ప ఇళ్లులు పునాదులు పునాదులు కూడా వేయలేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని మొకాసా కొత్తవలసలో స్థానిక భీమసింగి బ్రిడ్జికు ఆనుకుని గోస్తనీనది ఒడ్డున 15మందికి ఇళ్ళ స్థలాలను కేటాయించారు. తాము కట్టలేమని చెప్పినా వినకుండా వారిని ఒప్పంచి నిర్మాణానికి ఒప్పించారు. అట్టాడ గ్రామానికి చెందిన ఓకాంట్రాక్టర్‌ను ఏర్పాటు చేసారు. లబ్ధిదారులనుంచి కొంత నగదును తీసుకున్నారు. వాటితో నిర్మాణం ప్రారంభించారు. కానీ పునాదులు కూడా వేయలేదు. మధ్యలోనే ఆపేశాడు. కాంట్రాక్టర్‌ను అడిగితే నేను చేయలేనని చెబుతున్నాడు. మరోవైపు లబ్ధిదారులు గూడు లేక, ఉన్న సొమ్మును ఇచ్చి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఇది ఏళ్ళ తరబడి సాగుతున్నా వీరి ఆవేదన పట్టించుకునేవారే కరువయ్యారు. వారివద్ద తీసుకున్న నగదును తిరిగి అడగలేకపోతున్నారు. దీంతో ఈకాలనీ ఆగిపోయినట్లేనని పలువురు వాపోతున్నారు.

విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - వేపాడ : పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ చతుర్విధ ప్రక్రియలపై దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి జి. జగదీశ్వర రావు అన్నారు. మండలంలోని నీలకంఠ రాజపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జి జగదీశ్వర రావు, మంగళవారం సందర్శించారు.ముందుగా పాటశాల ప్రార్థనా నిర్వహణ,పాటశాల పరిసరాలు తరగతి గదులు,మరుగుదొడ్లు, వంటగది,కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించిన అంతరం విద్యార్థులతో తెలుగు , ఇంగ్లీష్ చదివించడం, రాయించడం, అంకెలు సంఖ్యలు, చతుర్విద ప్రక్రియలు చేయించడం,వర్క్ బుక్స్, పరిశీలించారు.అంతరం పీఎం పోషణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం,అన్ని రికార్డ్స్ ,రిజిస్టర్,టీచర్ డైరీ ,లెస్సన్ ప్లాన్స్ మొదలగునవి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు కే.తాతబాబు,ఎ.రాము, సీఆర్పీలు డి.కోటేశ్వరరావు, కె.రామ ప్రసాద్ పాల్గొన్నారు.

నిప్పు అంటుకుని మహిళకు గాయాలు

విశాలాంధ్ర - బాదంగి : మండలం మల్లంపేట గ్రామానికి చెందిన పట్నాన శివ కుమారి 55 వేడి నీళ్ల కోసం మంగళవారం ఉదయం వంట చేస్తుండగా నిప్పు అంటుకుని తీవ్రంగా గాయాలయాన్ని ఎస్.ఐ తారకేశ్వరరావు తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం చీరకు నిప్పు అంటు కోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదాన్ని నివారించడానికి ఆమె తల్లి తోపాటు గ్రామస్తులు ప్రయత్నించారు. ఆమె ఒంటిపై కాళ్లపై చేతులపై తీవ్రంగా గాయాలు కావడంతో వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి గ్రామస్తులు తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

అవినీతి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

యూనియన్ బ్యాంకు మేనేజర్ వై.సురేంద్ర కుమార్

విశాలాంధ్ర - వేపాడ : సమాజంలో అవినీతి పెరిగిపోవడంతో అనేక అనర్థాలు జరుగుతున్నాయని అవినీతి నిర్మూలన దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని శృంగవరపుకోట యూనియన్ బ్యాంక్ మేనేజర్ వై. సురేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని జాకేరు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవినీతి నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అవినీతి నిర్మూలన పై పలు సలహాలు సూచనలు అందించారు. ఎవరైనా అవినీతిగా పాల్పడితే సహించకూడదని వెంటనే బహిర్గతం చేయడం వలన అవినీతిని నిర్మూలించడం జరుగుతుందన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు పెట్టి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు,పాఠశాల కమిటీ చైర్మన్ వంగలి వాసుదేవరావు,గ్రామ పెద్దలు కోల వీరన్న దొర,సూరిబాబు, నారాయణరావు,పాఠశాల ఉపాధ్యాయులు,అప్పల సత్యం,రామ సత్యం, అప్పారావు,యూనియన్ బ్యాంకు సిబ్బంది మౌనిక గీతిక శివరావు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాపర్ వైర్ దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఎస్సై కే.లక్ష్మణరావు ఆధ్వర్యంలో చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న జన్ని రామ్ సింగ్ అరదీప్ సింగ్ ఇద్దరు విజయనగరం కానపాక కు చెందిన వా రీ నీ విచారించగా వారు పాత నేరస్థులేని అనుమానంతో ఎస్సై ఇంటరాగేషన్ చేశారు వారు బొండపల్లి గజపతినగరం ఎస్.కోట భోగాపురం బూర్జి వలస ఆండబిపోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్ఫార్మర్లు పగల కొట్టి కాపర్ వైర్లను దొంగలించడం జరిగిందన్నారు వారిపై గజపతినగరం లో 9 బోండాపల్లిలో 8 ఆంద్రా ఒకటి ఎస్ కోట ఒకటి భోగాపురం 9 బూర్జి వలస ఒకటి కేసులు మొత్తం 29 ఉన్నాయని బొబ్బిలి డి.ఎస్.పి పి శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. వీరు ఈ కాపర్ ను విజయనగరంలోని వి శేఖర్ స్క్రాప్ షాపులకు అమ్ముతున్నారు అని తెలిపారు ఎస్సై బృందం విజయనగరం వెళ్లి తనిఖీలు చేయగా షాపు యజమాని శేఖర్ వద్ద 255 కేజీల కాపర్ ను సీజ్ చేయడం జరిగింది షాపు యజమాని ఈ కాపర్ ను కొనడం ఎంతవరకు సబబు దొంగ సరుకు కాదా అని అడగగా జర్నీ రామ్ సింగ్ అభిరామ్ సింగ్ లు మేము వ్యాపారం చేస్తున్నాం దొంగ సర్కు కాదని నచ్చచెప్పి వారి వద్ద నుండి అమౌంటు తీసుకుంటున్నారని అన్నారు అలాగే వారు 800 కేజీలు అమ్మగా మిగతా కేజీల అమౌంట్ను వారి షాపు యజమాని దగ్గర నుంచి తీసుకున్నారని అన్నారు అమౌంట్ ఖర్చు చేయగా 50వేల రూపాయలు వారి వద్దనుండగా వాటిని సీజ్ చేసి అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిస్తామని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి గజపతినగరం ఎస్సై కే లక్ష్మణరావు మరియు సత్యనారాయణ గోపి రామకృష్ణ పోలీస్ బృందం ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు ఎస్పీ గారి సూచనల మేరకు మా టీం వారు అన్ని తిరగడం వల్ల పాత నేరస్థుల వల్ల జరుగుతుందని వారిని పట్టుకోవడం జరిగిందని మా టీం ని అభినందించారు. ఈ సమావేశంలో గజపతినగరం సీఐ జీఏవి రమణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మునగాకుపై తల్లులకు అవగాహన

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ కే లలిత ఆధ్వర్యంలో నక్కపల్లి వీవర్స్ కాలనీ కొత్తపేట శెట్టిబల్లిపేట గల అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులకు మునగాకు వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ కే లలిత మాట్లాడుతూ తల్లులకు కిషోర్ బాలికలకు రక్తహీనత ఎక్కువగా గురై అయ్యే అవకాశం ఉందని అటువంటివారు మునగాకు తప్పకుండా వాడుకోవాలని అందువల్ల రక్తహీనతలు రాకుండా ఉంటారని తెలిపారు. అనంతరం తల్లులకు మునగాకు వంటకాన్ని తయారుచేసి రుచి చూపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కరెంట్ స్మార్ట్ మీటర్లొస్తున్నాయ్

- గుట్టుగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు

- నాడు వద్దని వారించిన కూటమి ప్రభుత్వం

స్మార్ట్‌గా మీటర్లు బిగించేస్తున్నారు

విశాలాంధ్ర - చోడవరం : స్మార్ట్ మీటర్ లతో రైతాంగం, ప్రజలు మోసపోతారు అని వాదించి, వారించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుట్టుగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని ప్రజా, మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. తొలుత విశాఖలో ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లు తర్వాత.. రాష్ట్రం మొత్తం అమలులో రానున్నది. ఈ మీటర్‌కు మనం ముందుగానే రీఛార్జి చేసుకోవాలి, అందులో బ్యాలెన్స్ ఉన్నత వరకు ఈ స్మార్ట్ మీటర్ నుండి కరెంట్ మన ఇంటికి వస్తుంది. తర్వాత నిర్దాక్షిణ్యంగా కట్ అయిపోతుంది. (మొబైల్ రీచార్జ్ మరియు డిష్ టీవీ లాగా) విద్యుత్ ఎంత వినియోగించింది. వీటి ద్వారా ఎప్పుడైనా తెలుసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో రీడింగ్ తీసుకునే అవకాశం వీటి ద్వారా ఉంటుంది. స్మార్ట్ మీటర్లు వినియోగాన్ని రైతు, మహిళా, ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నా, అధికార కూటమి ప్రభుత్వం వాటన్నింటిని తోసిపుచ్చి, ఇదివరకటి మీటర్ ల స్థానంలో స్మార్ట్ గా మీటర్లు బిగించేస్తూ, ప్రజల నెత్తిన మరో టోపీ పెట్టేందుకు సన్నాహాలు ప్రారంభించారు.

బ్రెయిన్ డెడ్‌తో వ్యక్తి మృతి

అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - పరవాడ : అవయవ దానం పట్ల పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. అయినప్పటికీ ఇంకా ఎందరో వెనుకడుగు వేస్తూనే ఉన్నారు. కానీ పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామానికి చెందిన పల్ల వెంకు నాయుడు(58) మరణించడంతో కుటుంబ సభ్యులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుడి అవయవాలను దానం చేయడంతో ఆయన చిరంజీవిగా మిగిలి ఉంటాడని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 27వ తేదీన ఉదయం తమ ఇంట్లో వెంక నాయుడు స్పృహ కోల్పోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని విశాఖలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకు నాయుడు మంగళవారం తుది శ్వాస విడిచాడు. అతని రక్షించడానికి రెండు రోజులపాటు వైద్యులు ఎంతో శ్రమించారు. ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో ఆసుపత్రి బృందం బ్రెయిన్ డెడ్ గా ప్రకటించారు. ఆ తర్వాత అవయవ దానంపై వైద్య బృందం మృతుని కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించారు. దీంతో అవయవధానానికి అంగీకరించారు. వారు అంగీకారంతో మూత్రపిండాలు, లివర్, కిడ్నీలను జీవన్ దాన్ ఆధ్వర్యంలో అవసరం ఉన్న చోటికి తరలించారు. తాను చనిపోతూ ముగ్గురు జీవితాల్లో వెలుగులు నింపడం గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

కాలువలు ఆక్రమించి నిర్మాణాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం, కేశవరం గ్రామాలలో కాలువలను ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. దీని కారణంగా కాలువల్లో మురికి తీసేందుకు వీలు లేకుండా పోయి దుర్వాసనలు వెదజల్లుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టేటప్పుడు ఇంటి ముందు ఉన్న కాలువలకు కొద్దిపాటి స్థలం వదిలేసి ఇంటి నిర్మాణాలు చేసుకోవాల్సి ఉంది. అయితే ఈ గ్రామాలలో కాలువలను ఆక్రమించి, ఉన్న స్థలం కంటే ఎక్కువగా ఇంటి, దుకాణాలు నిర్మాణాలు చేపడుతున్నారు. కేశవరం గ్రామ సమీపంలో డెక్కన్ పరిశ్రమ ఉండడంతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందింది. ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఈ గ్రామాలలో నివాసం ఉంటున్నారు. దీంతో శ్రీరాంపురం, కేశవరం గ్రామాల్లో వ్యాపారాలు పెరిగి పోయాయి. స్థల యజమానులు దుకాణాలు, ఇళ్ళు నిర్మించి అద్దెలకు ఇస్తున్నారు. స్థలం తక్కువగా ఉన్నవాళ్లు ముందు ఉన్న కాలువలను, స్థలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో గ్రామాల మధ్యలో ఉన్న మెయిన్ రోడ్డు కుదించుకుపోతుంది. పరిశ్రమ కోసం వెళ్లే వాహనాలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై కేశవరం సర్పంచ్ మేడిశెట్టి రామ గోవిందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ కాలువల ఆక్రమణ పై పంచాయతీ అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఆక్రమణలు తొలగించాలని సర్పంచులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..

పిర్యాదులున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - పరవాడ : మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కొరవడుతోంది. పెదముషిడివాడ రెవెన్యూ పరిధిలోని కొండ బంజరు భూముల్లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. సర్వేనెంబర్ 406లో గత కొన్ని రోజులుగా నిర్మాణాలు చక చకా జరుగుతున్నాయి. ఇక్కడ భూమికి మార్కెట్‌లో బాగా గిరాకీ ఉండటంతో వీటిపై కొందరి కళ్లు పడ్డాయి. అనుకున్నదే తడువుగా హైస్కూల్ వెనుక ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలకు సిద్ధమయ్యారు. మామిడి తోటలో ఓ నిర్మాణం శరవేగంగా జరుగుతుండగా దానికి వెనక భాగంలో మరో నిర్మాణానికి ఫిల్లర్స్ గుంతలు తీసి సిద్దంగా ఉంచారు. దీనికి కొంత దూరంలోనే ఆరు సెంట్లు చొప్పున మరో నాలుగు రేకుల షెడ్లను కట్టేసారు. వీటిని తొలగించకపోతే మిగతా ప్రభుత్వ స్థలంలో మరిన్ని కట్టడాలు చేపట్టేందుకు పలువురు సన్నద్ధమవుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఇక్కడి ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఈ నిర్మాణాలపై రెవెన్యూ యంత్రాంగానికి సమాచారం అందించినా వెళ్లి చూస్తామని చెబుతూ ఉన్నారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆమణలను తొలగించకపోతే త్వరలో రాష్ట్ర మంత్రులు నారాలోకేష్, పవన్‌కళ్యాణ్‌లకు పిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీనిపై వీఆర్వో వృద్విని విశాలాంధ్ర ప్రతినిధి వివరణ కోరగా అక్రమంగా రేకుల షెడ్లు నిర్మించిన స్థలం ప్రభుత్వ భూమేనని స్పష్టం చేశారు. వాటిని తొలగిస్తామని వెల్లడించారు.